క్లుప్తంగా

డ్రగ్స్ రహిత సమాజాన్ని నిర్మిద్దాం

వల్లూరు (చెన్నూరు) : మత్తు పదార్థాలు, మాదక ద్రవ్యాల రహిత సమాజాన్ని నిర్మించేందుకు ప్రతీఒక్కరూ కృషి చేయాలని చెన్నూరు సీఐ కృష్ణారెడ్డి తెలిపారు. చెన్నూరులోని జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో సోమవారం విద్యార్థులకు డ్రగ్స్, మాదక ద్రవ్యాల వల్ల జరిగే అనర్థాలపై అవగాహనా కార్యక్రమాన్ని నిర్వహించారు. సీఐ మాట్లాడుతూ డ్రగ్స్ వినియోగించినా.. విక్రయించినా చట్ట ప్రకారం నేరమని తెలిపారు. చెన్నూరు ఏఎస్ఐ శంకర్ నాయక్, డబ్ల్యూపీసీ లక్ష్మీదేవి, నార్కోటిక్ సెల్ ఏఎస్ఐ మల్లయ్య, ఈగల్ బృందం సభ్యులు అయూబ్ ఖాన్, గురు శేఖర్ పాల్గొన్నారు.

రక్తదానం.. ప్రాణదానంతో సమానం

వేంపల్లె : రక్తదానం చేసి ప్రాణదాతలుగా నిలవాలని ఆర్కేవ్యాలీ ట్రిపుల్ ఐటీ డైరెక్టర్ కుమారస్వామి గుప్తా అన్నారు. సోమవారం కడప రిమ్స్ ఆసుపత్రి, ఎన్ఎస్ఎస్ విభాగాల ఆధ్వర్యంలో రక్తదాన శిబిరాన్ని ఏర్పాటు చేశారు. ట్రిపుల్ ఐటీ డైరెక్టర్ కుమారస్వామి గుప్తా పాల్గొని రక్తదానం చేయడం ద్వారా లభించే ప్రతిఫలం, ప్రాముఖ్యత, ఆరోగ్యంపై వివరించారు. పరిపాలనాధికారి రవికుమార్, అకాడమిక్ డీన్ రమేష్ కైలాస్, స్టూడెంట్ వెల్ఫేర్ వెంకటేష్, ఎన్ఎస్ఎస్ విభాగాల కోఆర్డినేటర్ డా.జె.దీప్తి, అధికారులు కోనప్ప, తిరుపతిరెడ్డి, అరుణ్ రెడ్డి, కోటేశ్వరి, హెచ్ఓడి రత్నకుమారి, రిమ్స్ వైద్యులు ఆశాదేవి పాల్గొన్నారు.

జూదరుల అరెస్టు

పెండ్లిమర్రి: మండలంలోని మిట్టమీదపల్లె గ్రామ సమీపంలో ఏడుగురు జూదరులను అరెస్ట్ చేసినట్లు ఎస్ఐ మధుసూదన్‌రెడ్డి తెలిపారు. సోమవారం ఎస్ఐ ఆధ్వర్యంలో పోలీసులు దాడులు చేశారు. దాడుల్లో జూదరులను అదుపులోకి తీసుకొని వారి వద్ద నుంచి రూ.17,395 నగదు స్వాధీనం చేసుకొని కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ తెలిపారు.

ఎర్రగుంట్ల : మండల పరిధిలోని వై. కోడూరు గ్రామ సమీపంలో ఉన్న జువారి సిమెంట్ ఫ్యాక్టరీ లారీ యార్డు వద్ద పేకాటాడుతున్న ఆరుగురు జూదరులను అరెస్టు చేసినట్లు యర్రగుంట్ల పట్టణ సీఐ విశ్వనాథ్‌రెడ్డి సోమవారం తెలిపారు. నిందితుల వద్ద నుంచి రూ.42 వేలు స్వాధీనం చేసుకొని కేసు నమోదు చేసినట్లు ఆయన తెలిపారు.

కేబుల్ వైర్లు చోరీ

కొండాపురం: మండల పరిధిలోని టి. కోడూరు గ్రామ సమీపంలో సెయిల్ సోలార్ కంపెనిలో రూ.3 లక్షల విలువ చేసే కేబుల్ వైర్లు అపహరించినట్లు తాళ్లప్రొద్దుటూరు ఎస్ఐ హృషికేశవ రెడ్డి సోమవారం తెలిపారు. ఎస్ఐ వివరాల మేరకు సెయిల్ సోలార్ కంపెనీలో చార్జింగ్ మోడల్స్, కేబుల్ వైర్లు సుమారు రూ. 3 లక్షల విలువ చేసే సామగ్రిని గుర్తుతెలియని వ్యక్తులు ఎత్తుకెళ్లినట్లు తెలిపారు.

ఈ-క్రాప్ బుకింగ్ చేసుకోవాలి

సింహాద్రిపురం : మండలంలో ఈ-క్రాప్ బుకింగ్ తప్పనిసరిగా చేయాలని ముద్దనూరు ఏడీఏ రామ్మోహన్‌రెడ్డి ఆర్ఎస్‌కే సిబ్బందికి సూచించారు. సోమవారం మండల కేంద్రమైన సింహాద్రిపురం రైతు సేవా కేంద్రంలో అన్ని గ్రామాల రైతు సేవా కేంద్ర సిబ్బందికి శిక్షణా కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఏడీఏ రామ్మోహన్‌రెడ్డి మాట్లాడుతూ యూరియ ఎక్కడ అవసరం ఉందో అక్కడ తక్షణమే ఇండెంట్ చేసి రైతులకు అందుబాటులో తీసుకరావాలని తెలియజేశారు. ముద్దనూరు వ్యవసాయ టెక్నికల్ ఏఓ మధుసూదన్‌రెడ్డి, సింహాద్రిపురం ఏఓ కల్యాణ్‌కుమార్, బీటీఎం రవికుమార్‌రెడ్డి, ఆర్ఎస్‌కే సిబ్బంది పాల్గొన్నారు.

ఉల్లి పంట పరిశీలన

చింతకొమ్మదిన్నె : మండలంలోని నాగిరెడ్డిపల్లి గ్రామంలో ఉల్లి తోటలను ఉద్యాన శాఖ అధికారి జీవన్ ఉద్యాన సహాయకులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉల్లి పంటలు తీసుకోవలసిన యాజమాన్య పద్ధతులను వివరిస్తూ.. పంట కోతకు 15 రోజుల ముందే నీటి తడులు ఇవ్వడం ఆపాలని, 2.5 సెం.మీ (అంగుళం) ఏడుంతో ఆకుల నుంచి గడ్డను కోయడం ద్వారా గడ్డ కుళ్లిపోయే అవకాశం తక్కువగా ఉంటుందని పేర్కొన్నారు. ఉద్యాన శాఖ 50 శాతం రాయితీతో ఉల్లి నిల్వచేసే గోదాములను 24 అడుగుల పొడవు, 5 అడుగుల వెడల్పు, 12 అడుగుల ఎత్తుతో నిర్మించుకుంటే రూ. 87,500 ఉద్యాన శాఖ ద్వారా రాయితీ అందుతుందని పేర్కొన్నారు.

మాయమాటలు చెప్పి సొమ్ము స్వాహా

ముద్దనూరు: స్థానిక స్టేట్‌బ్యాంక్ ఆఫ్ ఇండియా ఏటీఎంలో మాయమాటలు చెప్పి ఓ వ్యక్తిని ఏమార్చి అతని ఏటీఎంను తీసుకుని అందులోని సొమ్మును కాజేసిన సంఘటన సోమవారం చోటుచేసుకుంది. మండలంలోని యామవరం గ్రామానికి చెందిన బాబా ఫక్రుద్దీన్ ఎస్‌బీఐ ఏటీఎంకు వెళ్లి కార్డు పిన్ నంబరు జనరేట్ చేసుకోవడానికి అదే ఏటీఎంలో ఉన్న మరో వ్యక్తి సహాయం కోరాడు. ఆ వ్యక్తి పిన్ నంబరు మార్చి, డబ్బు డ్రా కాలేదని నమ్మించాడు. ఫక్రుద్దీన్‌కు అతని వద్ద నున్న మరో డూప్లికేట్ ఏటీఎం ఇచ్చి వెళ్లిపోయాడు. అనంతరం అతడు చిలంకూరు ఏటీఎంలోకి వెళ్లి ఫక్రుద్దీన్ వద్ద దొంగలించిన ఏటీఎం కార్డుతో రూ.30వేల సొమ్ము డ్రా చేశాడు. బాధితుడి సెల్‌ఫోన్‌కు సొమ్ము డ్రా అయినట్లు మెసేజ్ రావడంతో అతను బ్యాంకు అధికారులకు సమాచారమిచ్చాడు.

రైతులకు అండగా 'అన్నదాత పోరు'

- ఎరువుల సరఫరాలో ప్రభుత్వం విఫలం
- అన్నదాత పోరును జయప్రదం చేయండి
- వైఎస్ మనోహర్‌రెడ్డి





వేంపల్లె: అన్నదాత పోరు పోస్టర్లను ఆవిష్కరిస్తున్న నాయకులు



చక్రాయపేటలో..



వేములలో..



సింహాద్రిపురంలో..



లింగాలలో..



తొండూరులో ..

పులివెందుల: మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పిలుపు మేరకు మంగళవారం రైతులకు అండగా అన్నదాత పోరును నిర్వహిస్తున్నామని మున్సిపల్ ఇన్‌చార్జి వైఎస్ మనోహర్ రెడ్డి పేర్కొన్నారు. కడప ఎంపీ వైఎస్ అవినాష్ రెడ్డి, వైఎస్సార్‌సీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సతీష్ రెడ్డి, తొండూరు మండల ఇంచార్జ్ వైఎస్ మధురెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించే ఎరువుల బ్లాక్ మార్కెట్ పై అన్నదాత పోరుకు మద్దతు తెలుపుతూ పాత ఎమ్మెల్యే ఆఫీస్ నుంచి మంగళవారం ఉదయం 8.30 గంటలకు నిర్వహించే ర్యాలీలో అన్నదాతలు, పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొని విజయవంతం చేయాలని ఆయన కోరారు. ఎరువుల సరఫరాలో ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని విమర్శించారు. ఎరువుల బ్లాక్ మార్కెట్‌ను నియంత్రించి, ఎరువులను పక్కదారి పట్టిస్తున్న వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాడ్ చేశారు.

వేంపల్లె : పులివెందులలో మంగళవారం నిర్వహిస్తున్న అన్నదాత పోరు కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ చంద్ర ఓబుల్ రెడ్డి పిలుపునిచ్చారు. సోమవారం గండిరోడ్డులోని వైఎస్సార్‌సీపీ కార్యాలయంలో వేంపల్లె జెడ్పీటీసీ రవికుమార్‌రెడ్డి, మండల ఉపాధ్యక్షులు మునీర్, రవి శంకర్ గౌడ్‌లతోపాటు స్థానిక నాయకులు, కార్యకర్తలు రైతులతో కలిసి అన్నదాత పోరు పోస్టర్లను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వైఎస్సార్‌సీపీ అధ్యక్షుడు, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి పిలుపుమేరకు నేడు మంగళవారం పులివెందులలో నియోజకవర్గస్థాయి రైతులతో కలిసి పులివెందులలోని స్థానిక పాత ఎమ్మెల్యే కార్యాలయం వద్ద నుండి ఆర్డిఓ కార్యాలయం వరకు నిర్వహించే ర్యాలీని అందరూ ఐక్యంగా పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. రైతులకు గిట్టుబాటు ధర కల్పించకుండా ప్రభుత్వం అన్ని విధాల మోసం చేసిందని తెలిపారు. వైఎస్సార్‌సీపీ జిల్లా కార్యనిర్వాహక కార్యదర్శి కటిక చంద్రశేఖర్, రాష్ట్ర ప్రచార సంయుక్త కార్యదర్శి నిస్సార్ బాషా, ఎంపీటీసీలు బ్రహ్మయ్య, హబీవుల్లా, భారతి, సర్పంచ్ మునేష్, జిల్లా రైతు విభాగం ఉపాధ్యక్షులు మస్తాన్ రెడ్డి, వైఎస్సార్‌సీపీ నాయకులు చంద్రశేఖర్ రెడ్డి, వెంకటనారాయణ రెడ్డి, రామచంద్రారెడ్డి, బీఎస్ షేక్షావల్లి, కదిరుల్లా, కమతం రాజా, శ్రావణ్ కుమార్, ముత్యాల ఆంజనేయులు, జగన్మోహన్ రెడ్డి, రామశేఖర్ రెడ్డి, ఉమర్, ముత్తయ్య, రాజగోపాల్ తదితర వైఎస్ఆర్సిపి నాయకులు కార్యకర్తలు, రైతులు పాల్గొన్నారు.

చక్రాయపేట మండలంలో..

చక్రాయపేట మండలంలో జెడ్పీటీసీ శివప్రసాద్ రెడ్డి ఆధ్వర్యంలో అన్నదాత పోరు పోస్టర్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతుకు మద్దతుగా వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అండగా నిలుస్తుందన్నారు. రైతుల సమస్యలపై ప్రభుత్వం తక్షణమే స్పందించాలని డిమాండ్ చేశారు. ముఖ్యంగా యూరియా తదితర రైతులకు అవసరమైన ఎరువులను పంపిణీ చేయాలని కోరారు. బ్లాక్ మార్కెట్లలో ఎరువులను కట్టడి చేయాలని డిమాండ్ చేశారు. ఎంపీపీ మాధవీ బాలకృష్ణ, సర్పంచ్‌లు కిరణ్ కుమార్ రెడ్డి, వెంకటసుబ్బయ్య, శ్రీనివాసులు, హర్షద్ బాషా, ఎంపీటీసీ మోహన్ రెడ్డి, జేసీఎస్ ఇన్‌చార్జి లోమడ రామాంజనేయులు రెడ్డి, వైఎస్సార్‌సీపీ మండల ఉపాధ్యక్షులు రాంబాబు, మాజీ సర్పంచ్ రామచంద్ర, నాయకులు రఫి, భీమయ్య, వెంకటరమణ, ఉత్తమారెడ్డి, సుబ్బరాయుడు రామాంజనేయులు పాల్గొన్నారు.

రైతుల కష్టాలు పట్టని ప్రభుత్వం

జమ్మలమడుగు: రైతులకు న్యాయం చేయడంలో బాధ్యతగా ఉండాల్సిన కూటమి ప్రభుత్వం రైతుల బాధలు, కష్టాలను పట్టించుకోవడం లేదని ఎమ్మెల్సీ పి. రామసుబ్బారెడ్డి పేర్కొన్నారు. సోమవారం స్థానిక పార్టీ కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ రైతులకు మద్దతుగా వైఎస్సార్‌సీపీ అధినేత వైఎస్ జగన్ పిలుపు మేరకు మంగళవారం ఉదయం 9గంటలకు స్థానిక పార్టీ కార్యాలయం వద్ద నుంచి పెద్ద పసుపల మోటు, సంజామల మోటు, పాతబస్టాండ్‌ల మీదుగా ఆర్డీఓ కార్యాలయానికి వెళ్లి ఆర్డీఓకు వినతి పత్రం ఇస్తామని తెలిపారు. ఈ కార్యక్రమానికి నియోజకవర్గంలోని కార్యకర్తలు, నాయకులు రైతులు పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. 14 నెలలు కూటమి ప్రభుత్వ పాలనలో రాష్ట్రంలో ఇప్పటి వరకు ఏ పంటకూ గిట్టుబాటు ధర ప్రకటించలేదని, ఖరీఫ్ సాగుకు అవసరమైన యూరియా, విత్తనాలు సకాలంలో అందజేయడంలో ప్రభుత్వం పూర్తిగా విఫలమైందన్నారు. బ్లాక్ మార్కెట్‌లో ఎరువుల అమ్మకం ఎక్కువగా జరగడం వలన రాష్ట్రంలో రైతులంతా తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు.

వేముల : వైఎస్సార్ కాంగ్రెస్‌పార్టీ ఆధ్వర్యంలో మంగళవారం తలపెట్టిన అన్నదాత పోరును విజయవంతం చేయాలని వైఎస్సార్‌సీపీ మండల ఇన్‌చార్జి నాగేళ్ల సాంబశివారెడ్డి పిలుపునిచ్చారు. సోమవారం వేములలో ఎరువుల బ్లాక్ మార్కెట్‌పై అన్నదాత పోరు కార్యక్రమ పోస్టర్లను ఆ పార్టీ నాయకులతో కలిసి ఆవిస్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులకు రైతు భరోసా కేంద్రాల ద్వారా యూరియాతోపాటు అన్ని రకాల ఎరువులను అందించాలని డిమాండ్ చేశారు. వైఎస్సార్‌సీపీ నాయకులు చల్లా వెంకటనారాయణ, డీసీసీ మాజీ ఉపాధ్యక్షుడు ఆంజనేయులు, రామసుబ్బారెడ్డి, రాఘవరెడ్డి, పోరెడ్డి సుబ్బారెడ్డి, మల్‌రెడ్డి, కె.రాఘవరెడ్డి, పుల్లారెడ్డి, చలపతి, హనుమంతునాయుడు, మున్నీర్, గంగిరెడ్డి, లక్ష్మణ, గంగులయ్య, జర్మియా, నబీ రసూల్, గంగాధర, ఓబులేసు తదితరులు పాల్గొన్నారు.

లింగాల : మండల కేంద్రమైన లింగాలలో సోమవారం వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ ముద్దిగారి బాబురెడ్డి ఆధ్వర్యంలో ఎరువుల బ్లాక్ మార్కెట్‌పై అన్నదాత పోరు పోస్టర్లను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మాజీ సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పిలుపు మేరకు మంగళవారం అన్నదాత పోరు కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని తెలిపారు. పులివెందుల పట్టణంలో ర్యాలీ, నిరసన కార్యక్రమాలను నిర్వహించి ఆర్డీఓ కార్యాలయం వరకు వెళ్లి ఆర్డీఓకు వినతి పత్రం అందించనున్నట్లు ఆయన తెలిపారు. వైఎస్సార్‌సీపీ నియోజకవర్గ రైతు విభాగపు కన్వీనర్ సారెడ్డి చంద్రశేఖరరెడ్డి, సింగిల్ విండో అధ్యక్షుడు ఎ.వి.శ్రీనివాసరెడ్డి, మండల నాయకులు మల్లికార్జునరెడ్డి, నాగేంద్రనాథరెడ్డి, శ్రీనివాసరెడ్డి, కాటేశ్వర, చెన్నకేశవరెడ్డి, గంగిరెడ్డి, వెంగల్‌రెడ్డి, నిరంజన్‌రెడ్డి, మునీంద్ర, నాగభూషణరెడ్డి, బాబా హుస్సేన్, జగన్‌మోహన్‌రెడ్డి, భాస్కర్‌రెడ్డి, బండి శ్రీనివాసరెడ్డి, రాజీవ్ రెడ్డి, ఎస్సీ సెల్ కన్వీనర్ రవి, తదితర నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

సింహాద్రిపురం : మాజీ సీఎం వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి, కడప ఎంపీ వైఎస్ అవినాష్ రెడ్డిల పిలుపు మేరకు రైతులకు పండించిన పంటలకు గిట్టుబాటు ధర కల్పించడంతోపాటు రైతులకు ఉచిత బీమా కల్పించాలని మంగళవారం పులివెందుల నియోజకవర్గంలో అన్నదాత పోరుబాట కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు వైఎస్సార్‌సీపీ మండల అధ్యక్షుడు శ్రీకాంత్ రెడ్డి తెలిపారు. సోమవారం మండల కేంద్రమైన సింహాద్రిపురం బుడ్డయ్యపాలెం సెంటర్‌లో వైఎస్సార్ విగ్రహం వద్ద అన్నదాత పోరుబాట కార్యక్రమ పోస్టర్లను ఆవిష్కరించారు. వైఎస్సార్‌సీపీ నాయకులు, మాజీ వ్యవసాయ మార్కెట్ యార్డ్ చైర్మన్ రామ్మోహన్ రెడ్డి, ఎంపీపీ అరుణ, ఎంపీటీసీ జాఫర్, మాజీ నెడ్‌క్యాప్ డైరెక్టర్ కిషోర్, బ్రహ్మానంద రెడ్డి, బలపనూరు చంద్రశేఖర్ రెడ్డి, చంద్రగిరి జనార్దన్ రెడ్డి, వి,అరవిందనాథ్ రెడ్డి. వి.రాజగోపాల్ రెడ్డి. వి.రామ్మోహన్ రెడ్డి, అంకాల్ రెడ్డి, రైతు విభాగపు ప్రెసిడెంట్ ప్రసాద్ రెడ్డి, ముక్కంటి కిశోర్ కుమార్‌రెడ్డి, జిల్లా కార్యదర్శి సాకం నీలవర్ధన్ రెడ్డి, అహోబిలం సోమేశ్వర్ రెడ్డి, రావులకొలను మహేశ్వర్ రెడ్డి, పైడిపాలెం శివారెడ్డి, జంగంరెడ్డిపల్లె శివ ప్రతాప్ రెడ్డి, ప్రవీణ్ కుమార్ రెడ్డి, కృపాకర్ రెడ్డి, మల్లికార్జునరెడ్డి, సోమశేఖర్ రెడ్డి, విశ్వనాథ, వినోద్ రెడ్డి, మహేశ్వర రెడ్డి, హైటెక్ రవి, సీకే బాబు, గురిజాల కరుణాకర్ రెడ్డి, భాస్కర్ రెడ్డి, కృష్ణారెడ్డి, ఎల్ఐసీ మధుసూదన్ రెడ్డి, చెన్నకేశవరెడ్డి, అఖిల్, చంద్రహాస్, బిలాల్, బషీర్, నజీర్, సర్పంచ్ రామ్మోహన్, గంగాధర, కాంబల్లె రఘు, జగన్, లోమడ ప్రసాద్, నాగరాజు, పవన్ కుమార్ రెడ్డి, ఈశ్వరయ్య, ఘన శ్యాంసుందర్‌రెడ్డి, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

చింతకొమ్మదిన్నె : అన్నదాతలకు అండగా వైఎస్సార్‌సీపీ ఆధ్వర్యంలో నరేన్ రామాంజనేయరెడ్డి నాయకత్వంలో మంగళవారం కమలాపురంలో నిర్వహించే అన్నదాత పోరు కార్యక్రమానికి వైఎస్సార్‌సీపీ నాయకులు, అభిమానులు, కార్యకర్తలు, రైతులు తరలిరావాలని చింతకొమ్మదిన్నె మండల వైఎస్సార్‌సీపీ నాయకులు గుత్తిరెడ్డి శ్రీనివాసులు రెడ్డి, గుడా ప్రభాకర్ రెడ్డి కోరారు. యూరియా సహా రైతులకు అత్యవసరమైన ఎరువులను వెంటనే పంపిణీ చేయాలని, బ్లాక్ మార్కెట్‌ను నియంత్రించాలని, ఎరువులను పక్కదారి పట్టిస్తున్న వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

వీరపునాయునిపల్లె: మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పిలుపుతో కమలాపురంలో మంగళవారం రైతులకు మద్దతుగా చేపడుతున్న అన్నదాత పోరును జయప్రదం చేయాలని మండల కన్వీనర్ కల్లూరు రఘునాథరెడ్డి పిలుపునిచ్చారు. సోమవారం స్థానిక పార్టీ కార్యాలయంలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ ప్రస్తుతం రైతులు ఎదుర్కొంటున్న సమస్యలపై కమలాపురం నియోజకవర్గ ఇన్‌చార్జి నరేన్ రామాంజులరెడ్డి ఆధ్వర్యంలో అన్నదాత పోరు కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని తెలిపారు. సర్పంచులు, ఎంపీటీసీలు, నాయకులు, కార్యకర్తలు, రైతులు పాల్గొనాలని కోరారు.

తొండూరు : వైఎస్సార్‌సీపీ ఆధ్వర్యంలో ఎరువుల ధరల పెంపుపై చేపట్టబోతున్న అన్నదాత పోరు కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని వైఎస్సార్‌సీపీ మండల అధ్యక్షుడు రవీంద్రారెడ్డి పేర్కొన్నారు. సోమవారం తొండూరు సాయిబాబా ఆలయం వద్ద అన్నదాత పోరు పోస్టర్లను ఆయన వైఎస్సార్‌సీపీ నాయకులతో కలిసి ఆవిష్కరించారు. వైఎస్సార్‌సీపీ మండల పరిశీలకుడు బండి రామమునిరెడ్డి, వైఎస్సార్‌సీపీ జిల్లా ఉపాధ్యక్షుడు శశికాంత్‌రెడ్డి, తాలుకా ప్రధాన కార్యదర్శి దశరథరామిరెడ్డి, మాజీ డైరెక్టర్ శివశంకర్‌రెడ్డి, ఎంపీటీసీ విజయ్‌శంకర్, మండల రైతు సంఘం నాయకుడు వెంకట్రామిరెడ్డి, నాయకులు విష్ణువర్ధన్‌రెడ్డి, రజనీకాంత్‌రెడ్డి, చంద్రశేఖరరెడ్డి, ఆదర్శ ఓబుళరెడ్డి, బాలనరసింహారెడ్డి, రమేష్, కృష్ణారెడ్డి, బంగారు మునెయ్య, బాల ఎరికల్‌రెడ్డి, చంద్రశేఖరరెడ్డి, గంగరాజు పాల్గొన్నారు.

రైతన్నకు బాసటగా ఉద్యమిద్దాం

నియోజకవర్గ ఇన్‌చార్జి నరేన్ రామాంజులరెడ్డి



వల్లూరు: రైతన్నకు బాసటగా మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పిలుపుతో మంగళవారం చేపడుతున్న అన్నదాత పోరును జయప్రదం చేయాలని వైఎస్సార్‌సీపీ నియోజకవర్గ ఇన్‌చార్జి నరేన్ రామాంజులరెడ్డి పిలుపునిచ్చారు. సోమవారం కడపలోని వైఎస్సార్‌సీపీ కార్యాలయంలో హార్టికల్చర్ స్టేట్ అడ్వైజర్ సంబటూరు ప్రసాద్‌రెడ్డితో కలిసి మీడియాతో మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారం చేపట్టిన నాటి నుంచి రైతుల కష్టాలు ప్రారంభమయ్యాయన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా రైతు భరోసా కేంద్రాల ద్వారా రైతులకు ఎరువులు అందచేసే అవకాశం ఉన్నా ప్రభుత్వం ఏమాత్రం పట్టించుకోలేదని విమర్శించారు. దీంతో ఎరువులు బ్లాక్ మార్కెట్‌కు తరలించి రైతులకు అధిక ధరలకు విక్రయిస్తున్నారని తెలిపారు. ఎరువుల బ్లాక్ మార్కెట్‌ను నియంత్రించడంలో కూటమి ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని మండిపడ్డారు. రైతు సమస్యలపై జిల్లా అధ్యక్షుడు రవీంద్రనాథ్ రెడ్డి పర్యవేక్షణలో కమలాపురం పట్టణంలో గ్రామ చావడి నుంచి ఏడీఏ కార్యాలయం వరకు నిరసన ర్యాలీ నిర్వహిస్తున్నామని, ఈ కార్యక్రమంలో వైఎస్సార్ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొనాలని కోరారు.

యూరియా కోసం రైతుల నిరీక్షణ



కమలాపురంలో యూరియా కోసం మన గ్రోమోర్ కేంద్రం వద్ద క్యూ లైన్లలో రైతులు

కమలాపురం: మండల కేంద్రమైన కమలాపురంలో యూరియా కోసం రైతులకు నిరీక్షణ తప్పలేదు. సోమవారం ఉదయం 10 గంటల నుంచి యూరియా పంపిణీ చేస్తామని ముందు రోజే వ్యవసాయ అధికారులు ప్రకటించారు. దీంతో రైతులు ఉదయం 8 గంటలకే స్థానిక మన గ్రోమోర్ కేంద్రానికి చేరుకుని క్యూ లైన్లలో నిలిచారు. 10 గంటలు దాటినా కేంద్రం నిర్వాహకులు అధికారులు రాలేదని యూరియా పంపిణీ చేయలేదు. దీంతో యూరియా ఉన్నప్పటికి ఎందుకు పంపిణీ చేయడం లేదని, బ్లాక్ మార్కెట్‌కు తరలించడానికి కుయుక్తులు పడుతున్నారని రైతులు ఆందోళన వ్యక్తం చేశారు. ఏడీఏ నరసింహారెడ్డి, ఏఓ సరస్వతి అక్కడికి చేరుకుని పంపిణీ ప్రారంభించారు. కొంత సేపు ఒక్కో రైతుకు 2-3 బస్తాల యూరియా ఇచ్చారు. తర్వాత కొద్దిసేపటికి రైతు కు ఒక్క బస్తానే యూరియా ఇస్తామనడంతో రైతులు అధికారులను నిలదీశారు. విషయం తెలుసుకున్న మండల తహసీల్దార్ శివరామిరెడ్డి అక్కడికి చేరుకుని రైతులతో మాట్లాడారు. రైతులందరికి యూరియా పంపిణీ చేస్తామని, ఇపుడు ఇస్తున్న యూరియా తీసుకెళ్లాలని, మళ్లీ వచ్చిన తర్వాత తిరిగి పంపిణీ చేస్తామని తహసీల్దార్ రైతులకు సర్ది చెప్పే ప్రయత్నం చేశారు. కానీ రైతులు ప్రభుత్వం పట్ల అసంతృప్తి వ్యక్తం చేశారు. జగనన్న ఉన్నపుడు ఇలాంటి పరిస్థితి ఎప్పుడూ చూడలేదని, రైతులకు అవసరమైన యూరియా ఇవ్వలేని దుస్థితిలో ప్రభుత్వం ఉందని రైతులు ఆగ్రహం వ్యక్తం చేశారు.

వల్లూరు(చెన్నూరు): చెన్నూరు మండలంలో పంటలు సాగు చేసిన రైతులు యూరియా అందుబాటులో లేక తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ముఖ్యంగా ఖరీఫ్ సీజన్‌లో వరి పంట సాగు చేసిన రైతులను యూరియా కొరత పట్టి పీడిస్తోంది. ఈ నేపథ్యంలో వ్యవసాయ శాఖ మండలంలో సోమవారం కొన్ని బస్తాల యూరియాను రైతులకు పంపిణీ చేసింది. ఇందులో భాగంగా స్థానిక మన గ్రోమోర్ కేంద్రం గుండా కూడా యూరియా పంపిణీ చేశారు. సోమవారం తమకు కేటాయించిన యూరియా అయిపోయిందంటూ కేంద్రం నిర్వాహకులు పేర్కొనడంతో యూరియా కోసం వచ్చిన రైతులు నిరాశకు గురయ్యారు. వారం రోజులుగా యూరియా కోసం రోజూ కేంద్రానికి వస్తున్నా తమకు యూరియా ఇవ్వకుండా స్టాక్ అయిపోయిందని చెప్పడం ఏంటని రైతులు గ్రోమోర్ సిబ్బందిని నిలదీశారు.

దేవాలయ భూముల ఆక్రమణదారులపై కేసు

లింగాల : మండలంలో కోమన్నూతల, పెద్దకుడాల, పార్నపల్లె, ఇప్పట్ల, వెలిదండ్ల, తాతిరెడ్డిపల్లె, లోపట్నూతల గ్రామాల్లో దేవాలయ భూములను ఆక్రమించిన వారిపై క్రిమినల్ కేసులు నమోదు చేస్తామని పులివెందుల ఎండోమెంట్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ కె.వి.రమణ వెల్లడించారు. మండల కేంద్రమైన లింగాల రెవెన్యూ కార్యాలయంలో ఉన్న తహసీల్దార్ ఈశ్వరయ్యకు వివరాలతో కూడిన వినతి పత్రం కె.వి.రమణ అందజేశారు. అనంతరం డిప్యూటీ తాసిల్దార్ నరేందర్, వీఆర్ఏలు గంగాధర రెడ్డి మనోజ్‌లతో ఆయన చర్చించారు. ఈ సందర్భంగా కె.వి.రమణ మాట్లాడుతూ లింగాల మండలంలో కోమన్ నూతన గ్రామంలో 80 ఎకరాలు, పెద్ద కుడాల, పార్నపల్లి, మురారిచింతల, వెలిదండ్ల, లోపట్నూతల గ్రామాల్లో కూడా భూములను ఆక్రమించారన్నారు. రాష్ట్ర దేవాదాయ శాఖ కమిషనర్, జిల్లా అసిస్టెంట్ కమిషనర్‌ల ఆదేశాల మేరకు అన్యాక్రాంతమైన భూములను గుర్తించి ఆన్‌లైన్‌లో నమోదు చేయించేందుకు చర్యలు తీసుకుంటున్నామని వారు పేర్కొన్నారు.

ఆర్ఎంపీలు అర్హతకు మించి వైద్యం చేస్తే చర్యలు

వేంపల్లె : ఆర్ఎంపీలు అర్హతకు మించి వైద్యం చేస్తే, అలాంటి ఆర్ఎంపిలపై కఠిన చర్యలు తప్పవని డిప్యూటీ డీఎంహెచ్ఓ ఖాజామొద్దీన్ పేర్కొన్నారు. సోమవారం వేంపల్లెలో ఆర్ఎంపీలు నిర్వహించే వైద్యశాలలను జిల్లా డిప్యూటీ వైద్య ఆరోగ్య శాఖాధికారి ఖాజామొద్దీన్ తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఆర్ఎంపి ప్రథమ చికిత్సలు మాత్రమే నిర్వహించాలని ఆదేశించారు. అలాగే ఆర్ఎంపీలు నిర్వహించే క్లీనిక్‌ల ఎదుట ప్రథమ చికిత్స అనే బోర్డు రాసుకోవాలని సూచించారు. రోగులకు ఎటువంటి ఐవీ ఫ్లూయిడ్స్, యాంటీబయాటిక్స్, పెయిన్ కిల్లర్స్, స్టెరాయిడ్స్ మందులు ఇవ్వకూడదని సూచించారు. ప్రథమ చికిత్స కేంద్రంలో మంచాలు కానీ, ఐవీ స్టాండ్స్, ఐవీ ఫ్లూయిడ్స్, నెబులైజర్, ఎక్కువ మొత్తంలో మందులు ఉండకూడదని హెచ్చరించారు. అలాగే ప్రైవేట్ హాస్పిటల్‌కు రెఫర్ చేసే రిఫరల్ స్లిప్పులు, మందులు రాసే బుక్స్ ఉండకూడదని తెలిపారు. ఎట్టి పరిస్థితుల్లోనూ గర్భిణులకు, చిన్నపిల్లలకు, దీర్ఘకాలిక వ్యాధిగ్రస్తులకు చికిత్స నిర్వహించకూడదని ఆదేశించారు. ఆర్ఎంపీలు పరిధికి మించి వైద్యం చేసినట్లు రుజువైతే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని, వారి సర్టిఫికెట్లను రద్దు చేస్తామన్నారు.

చీనీ రైతులను ఆదుకోవాలి

పులివెందుల టౌన్ : పులివెందుల చీనీ దళారుల సిండికేట్‌ను అరికట్టి రైతులను ఆదుకోవాలని సీపీఐ పులివెందుల ఏరియా కార్యదర్శి వెంకట్రాములు పేర్కొన్నారు. సోమవారం పట్టణంలోని స్థానిక వ్యవసాయ మార్కెట్ కమిటీ ఆధ్వర్యంలో మార్కెట్ ప్రాంగణంలో నిర్వహిస్తున్న చీనీ కాయల మండిని సీపీఐ పులివెందుల ఏరియా కార్యదర్శి వెంకట్రాములు సీపీఐ నాయకులతో కలిసి సందర్శించారు. ఈ సందర్భంగా వెంకట్రాములు మాట్లాడుతూ వ్యాపారస్తులంతా సిండికేట్ మారి రైతులకు నష్టం చేకూరుస్తున్నారని, మార్కెట్ మొదలైనప్పుడు సూటు లేదు, గేటు లేదని ప్రచారం చేసి ఇప్పుడు 8 శాతం కమీషన్‌ను రైతుల నుంచి వసూలు చేస్తున్నారని తెలిపారు. జిల్లా కలెక్టర్ జోక్యం చేసుకుని రైతులకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. సీపీఐ జిల్లా సమితి సభ్యులు ఈశ్వరయ్య, సింహాద్రిపురం మండల కార్యదర్శి అమీర్ బాషా, మస్తాన్, ఈశ్వరయ్య పాల్గొన్నారు.

సీజనల్ వ్యాధులతో జాగ్రత్త

వేముల : వర్షాకాలంలో సీజనల్ వ్యాధులపట్ల అప్రమత్తంగా ఉండాలని డిప్యూటీ డీఎంహెచ్ఓ ఖాజా మొద్దీన్ సూచించారు. సోమవారం వేములలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో సిబ్బంది సీజనల్ వ్యాధులపై సమీక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలకు దోమల వ్యాధులు, ప్రమాదాలు, నివారణా పద్ధతులు, పరిశుభ్రత ప్రాముఖ్యత గురించి వివరించాలన్నారు. కార్యక్రమంలో వైద్యాధికారి డాక్టర్ శరణ్య, మలేరియా సబ్ యూనిట్ ఆఫీసర్ సిద్దయ్య, సీనియర్ అసిస్టెంట్ నరేష్, సూపర్‌వైజర్లు పాల్గొన్నారు.

ఘనంగా అంతర్జాతీయ ఫిజియోథెరఫీ దినోత్సవం

వేంపల్లె: ఆధునిక వైద్య వృత్తిలో ఫిజియోథెరఫీ వైద్యం కీలక పాత్ర పోషిస్తోందని వేంపల్లె ఫిజియోథెరపిస్ట్ వైద్యుడు యోగీశ్వర బాబు తెలిపారు. ప్రపంచ ఫిజియోథెరఫి దినోత్సవం సందర్భంగా ఆయన పులివెందుల రోడ్డులోని శ్రీహరి ఫిజియోథెరఫి వైద్యశాలలో కేక్ కట్ చేసి వేడుకలు నిర్వహించారు. అనంతరం రోగులకు ఫిజియోథెరఫి వైద్య సేవలు అందించారు.

చెత్త సేకరణలో జాగ్రతలు తప్పనిసరి

పులివెందుల టౌన్ : చెత్తను సేకరించేటప్పుడు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని మున్సిపల్ చైర్మన్ వరప్రసాద్ పేర్కొన్నారు. సోమవారం పట్టణంలోని స్థానిక మున్సిపల్ కార్యాలయంలోని సభా భవనంలో మున్సిపల్ కమిషనర్ రాముడు ఆధ్వర్యంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రవేశపెట్టిన నమస్తే కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా మున్సిపల్ కమిషనర్ రాముడు మాట్లాడుతూ ఎలాంటి ఆదరణకు నోచుకోని వ్యర్థ పదార్థాలు సేకరించే వ్యక్తుల శ్రేయస్సు కోసం ఈ నమస్తే ప్రోగ్రాం అనేది ప్రవేశపెట్టడం జరిగిందన్నారు.

కూటమి పాలనలో వ్యవసాయం కుదేలు



మాట్లాడుతున్న మార్కెట్ యార్డు మాజీ చైర్మన్ చిన్నప్ప, వైస్ చైర్మన్ సర్వోత్తమరెడ్డి, నాయకులు

పులివెందుల టౌన్ : కూటమి పాలనలో వ్యవసాయ రంగం కుదేలైందని మార్కెట్ యార్డు మాజీ చైర్మన్ చిన్నప్ప, వైస్ చైర్మన్ సర్వోత్తమరెడ్డి పేర్కొన్నారు. సోమవారం పట్టణంలోని స్థానిక పాత ఎమ్మెల్యే కార్యాలయంలో వారు విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వంలో ఏ రైతుకు మేలు జరిగిందో కూటమి నాయకులు చెప్పాలన్నారు. ఓ పక్క ఉల్లి గడ్డలు ధర పతనమై రైతులు గగ్గోలు పెడుతున్నారన్నారు, మరోపక్క అరటి టన్ను అయిదు వేలు పోతూ ఉంటే, అది మరిచి పంట పండించిన రైతుల పరిస్థితి అధ్వానంగా ఉందన్నారు. గత ప్రభుత్వంలో రైతుల శ్రేయస్సు కోసం అప్పటి సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి సూచన మేరకు కడప ఎంపీ వైఎస్ అవినాష్‌రెడ్డి హార్టికల్చర్, వ్యవసాయ మార్కెట్ కమిటీ అధికారులతో మాట్లాడి ఇబ్బందులు లేకుండా చేశారని పేర్కొన్నారు. గత ప్రభుత్వంలో అధిక రేటు పలికిన చీనీ ధరలు ఇప్పుడు ఎందుకు తగ్గాయని ప్రశ్నించారు. వెంటనే ప్రభుత్వం స్పందించి రైతులకు గిట్టుబాటుధర అందించాలని డిమాండ్ చేశారు. వైఎస్సార్‌సీపీ రైతు విభాగం నాయకులు లక్ష్మీనారాయణరెడ్డి, నాయకులు చంద్రమౌళి, బాల అశ్వర్థరెడ్డి పాల్గొన్నారు.

యూరియా కోసం ఆందోళన వద్దు



ఎరువుల స్టాకు రిజిస్టర్‌ను పరిశీలిస్తున్న ఏఓ, తహసీల్దార్, ఎస్ఐ

లింగాల : లింగాల మండలానికి సంబంధించి యూరియా అందుబాటులో ఉందని, రైతులెవరూ ఆందోళన చెందాల్సిన అవసరం లేదని పులివెందల వ్యవసాయ సహాయ సంచాలకులు ప్రభాకర్‌రెడ్డి తెలిపారు. సోమవారం మండలంలోని ఇప్పట్ల రైతు సేవా కేంద్రంలో ఏఓ రమేష్ ఆధ్వర్యంలో రైతులకు సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వ్యవసాయ శాఖ ఏడీ ప్రభాకర్‌రెడ్డి మాట్లాడుతూ వివిధ రకాల పంటలు పండించే రైతులు యూరియా లాంటి రసాయన ఎరువులను అవసరమైన మేరకు మాత్రమే వాడాలన్నారు.

కమలాపురం: యూరియా కోసం రైతులు ఆందోళన చెందాల్సిన అవసరంలేదని, ప్రతి ఆర్ఎస్‌కేలో రైతులకు అవసరమైన మేరకు యూరియా పంపిణీ చేస్తామని జేడీఏ చంద్ర నాయక్ తెలిపారు. సోమవారం కమలాపురంలోని మన గ్రోమోర్ కేంద్రంలో యూరియా సమయానికి పంపిణీ ప్రారంభం కాలేదని, ముందుగా ఒక్కొక్కరికి 2-3 బస్తాలు పంపిణీ చేయడం, తర్వాత రైతు ఒక బస్తానే ఇవ్వడంతో రైతన్నలు ఆందోళనకు దిగిన విషయం ప్రసార మాధ్యమాల ద్వారా తెలుసుకున్న జేడీఏ ఆకస్మికంగా గ్రోమోర్ కేంద్రాన్ని తనిఖీ చేశారు.

ఎర్రగుంట్ల: మండల పరిధిలోని రైతులకు ఇప్పటి వరకు 180 మెట్రిక్ టన్నుల యూరియా పంపిణీ చేశామని మండల వ్యవసాయ అధికారి సుజనకుమారి తెలిపారు. సోమవారం ఆమె మాట్లాడుతూ యర్రగుంట్ల మండల పరిధిలోని చిన్నదండ్లూరు, ఇల్లూరు, మాలెపాడు గ్రామాల్లో సుమారు 1,800 ఎకరాలలో రైతులు వరి పంటను పండిస్తున్నారని తెలిపారు.

వేముల : ఎరువులను అధిక విక్రయించినట్లు ఫిర్యాదులు వస్తే కఠిన చర్యలు తీసుకుంటామని తహసీల్దార్ రెడ్డి లక్ష్మి, ఏఓ ఓబులేసు, ఎస్ఐ ప్రవీణ్ కుమార్ పేర్కొన్నారు. సోమవారం వేములలోని ఎరువుల దుకాణాన్ని వారు తనిఖీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వం నిర్ణయించిన ధరలకు మాత్రమే ఎరువులను విక్రయించాలన్నారు. ఎలాంటి అవకతవకలకు పాల్పడితే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. ఏఈఓ సురేష్, ఏఎస్ఓ మల్లికార్జునరెడ్డి, ఆర్ఎస్‌కే సిబ్బంది పాల్గొన్నారు.

జమ్మలమడుగు: యూరియాను 80 శాతం ప్రైవేట్ ఫర్టిలైజర్ షాపులకు తరలించి 20 శాతం మాత్రమే రైతు సేవా కేంద్రాలు, ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘాలకు సరఫరా చేస్తున్నారని సీపీఐ నాయకులు పేర్కొన్నారు. సోమవారం స్థానిక తహసీల్దార్ కార్యాలయంలో యూరియా అధిక రేట్లను విక్రయిస్తున్న ప్రైవేట్ ఫర్టిలైజర్ షాపుల యజమానులపై చర్యలు తీసుకోవాలని వినతి పత్రం సమర్పించారు. సీపీఐ పట్టణ కార్యదర్శి రాంప్రసాద్, సహాయ కార్యదర్శి లక్ష్మీనారాయణ, నాగేంద్ర, సంతోష్, ధనుష్ పాల్గొన్నారు.

యూరియా కొరత నివారించాలి

కమలాపురం: రాష్ట్రంలో యూరియా కొరతను నివారించి అన్ని ఆర్ఎస్‌కేలలో రైతులకు సరిపడ యూరియాను అందుబాటులో ఉంచాలని సీపీఐ ఏరియా కార్యదర్శి నాగేశ్వర రావు, సహాయ కార్యదర్శి వర ప్రసాద్ డిమాండ్ చేశారు. సోమవారం సీపీఐ రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు వారు సీపీఐ నాయకులు, కార్యకర్తలతో కలసి తహసీల్దార్ శివరామిరెడ్డికి వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో సీపీఐ నాయకులు పాల్గొన్నారు.